కథ

**కారంపూడి వెంకట రామదాస్**

# బంధం

జాబిలి చల్లదనం, జాజి పందిరి వెదజల్లే పరిమళాల చక్కని ఆ వాతావరణం డాబా మీద మంచం పై పడుకుని ఆలోచిస్తున్న రఘురామ్ దంపతుల్ని ఆహ్లాదపరచలేకపోతున్నాయి.

"ఏవండీ! రేఖ అమెరికా నుండి రేపొస్తోందన్న వార్త విన్న దగ్గర నుండీ మీలో ఏదో మార్పు గమనిస్తున్నాను. ఎందుకండీ ఆ ఉదాసీనత? మూడు సంవత్సరాల తరువాత వస్తున్న కూతురి రాక మీలో ఏమాత్రం ఆనందాన్ని ఎందుకు కలిగించడం లేదు?" అంది ఉదయం నుండీ భర్తని గమనిస్తున్న శారద.

"ఊ" అని ఒక్క ముక్క మాత్రమే రఘురామ్ నోట వచ్చింది.

"ఏంటండీ..ఊ..ఆ..తప్ప ఏమీ మాట్లాడరు?"

"ఏం మాట్లాడేది? రేఖ ఫోన్లో ఇండియా వస్తున్నానన్న దగ్గరనుండీ నాలో ఏదో చెప్పలేని అలజడి"

"అంటే..మీరు యింకా ఆనాటి సంఘటన మరచిపోలేదా?"

"ఎలా మరిచిపోయేది. నా జీవితాంతం వెన్నంటే ఆ సంఘటన మరచిపోవడం సాధ్యమా?"

"అవునండీ మీకే కాదు నాకూ ఎంతో మానసికక్షోభని మిగిల్చింది రేఖ" అంటూ కళ్ళొత్తుకుంది శారద.

భార్య కళ్ళు చెమ్మగిల్లడం ఓరకంట కనిపెడుతూనే వున్నాడు రఘురామ్.

"ఏమైనా రేఖ చిన్నపిల్ల! అలా మాట్లాడటం ఈ వయసులో సహజమే! పెద్ద మనసుతో మనంకాక ఎవరు క్షమిస్తారు? యిప్పుడు డాక్టరుగా తిరిగిరావడం ఎంతైనా సంతోషించాల్సిన విషయమే కదా....అమ్మాయిని కంప్యూటర్లో చూడడమే తప్ప...నేరుగా చూసే అవకాశం యిన్నాళ్టికి కలిగింది" అంది శారద.

రఘురామ్‌కి ఏదోమూల ఆనందం లేకపోలేదు. కాకపోతే మనస్ఫూర్తిగా ఆనందాన్ని అనుభవించలేకపోతున్నాడు. అమెరికాలో డాక్టర్ పట్టా పుచ్చుకుని వచ్చే బిడ్డంటే ఏ తల్లిదండ్రులకి మాత్రం ఆనందంగా వుండదూ? కాకపోతే అతడి పరిస్థితి వేరు! ఆనందంతోపాటూ ఆవేదనా.. అంతే మిగిల్చింది రేఖ.

రేఖ డాక్టర్ కావడం వెనక జరిగిన పరిణామాలని నెమరువేసుకోకుండా వుండలేకపోయాడు రఘురామ్.

ooo

ఇంటర్ బైపీసీలో తొంభై ఏడు శాతం మార్కులు సాధించిన రేఖ ఎంసెట్లో కూడా పదో రేంకు సాధించడం తల్లిదండ్రులుగా రఘురామ్, శారదల్ని ఆనంద డోలికలలో ముంచెత్తింది.

సరిగ్గా అందరికీ మొదలయ్యే డైలమా రేఖలోనూ మొదలైంది. డాక్టర్ ఎక్కడ చదవాలా అని!

"ఎలాగో మంచి రేంకొచ్చింది కదా హైదరాబాద్ లోనే మంచి కాలేజీ చూసి జాయిన్ అవ్వు" అన్నాడు రఘురామ్.

"అవునే. కష్టపడి చదివి మంచి రేంక్ సాధించావు. ఇక్కడే నీక్కావలసిన కాలేజీలో సీటు వస్తుంది యింకా ఆలోచన దేనికి" అంది శారద.

"అదికాదమ్మా! అనుకోకుండా నేను సీటు కోసం కాలిఫోర్నియా యూనివర్సిటీ- సాన్‌ఫ్రాంసిస్కోకి అప్లై చేసా. అయితే, నే సెలక్టయినట్టు యిప్పుడే ఈమెయిలు కనఫర్మేషన్ వచ్చింది, అసలు ఆ యూనివర్సిటీలో సీటు దొరకడమంటే చాలా గ్రేట్! అందుకే అమెరికాలో చదవాలనుకుంటున్నాను"

"వాట్! అమెరికాలోనా? నాకు ఒక్క మాట చెప్పకుండా నువ్వు విదేశాల్లో చదువులకోసం అప్లై చెయ్యడమేంటీ? యిప్పుడు సీటొచ్చిందని మారాలోచించకుండా అక్కడే చదువుతానని పట్టుబట్టడం ఏం బాగాలేదమ్మా" కూతురి నిర్ణయాన్ని ఖండిస్తూ అన్నాడు రఘురామ్.

"అదికాదు నాన్నా..నెట్లో అప్లికేషన్ ఫిల్ చేసి పంపా...అనుకోకుండా సెలక్టయ్యాను. నాకు సీటొచ్చిన పుటిమాట కదా? అని మీతో చెప్పలేదు. ఇట్స్ ఏ గ్రేట్ ప్రివిలేజ్ టు గెట్ ఏ సీట్ ఇన్ దట్ యూనివర్సిటీ..అందరికీ వచ్చే అవకాశం కాదిది. ఆ యూనివర్సిటీలో డాక్టరైనవారికి చాలా గొప్ప అవకాశాలొస్తాయి. ఈ అవకాశం జారవిడుచుకోవడం నిజంగా తెలివితక్కువతనమే. అర్థం చేసుకోండి" తండ్రిని కన్విన్స్ చెయ్యడానికి ప్రయత్నించింది రేఖ.

"బాగుందే. ఆడదానివొక్కర్తివే అమెరికా పోతానంటున్నావు యిదేం ధైర్యమే?" అడ్డుకుంది శారద.

"నువ్వింకా ఏ యుగంలో వున్నావమ్మా? నీ ఆలోచనా దృక్పథంలో ఎప్పుడు మార్పొస్తుందీ? నేటి ఈ కంప్యూటర్ యుగంలో అమెరికా, అముదాలవలస అనే భేదం లేదు. ఇప్పుడు ప్రపంచమంతా ఐటీ విప్లవంతో కుగ్రామంగా మారిపోయింది. దూరం దగ్గరా తేడా లేదు. నువ్వు కావాలనుకున్నప్పుడు నాతో మాట్లాడవచ్చు, వెబ్ కెమెరాలో నన్ను చూడనూ వచ్చు..గంటల్లో నాకు పంపాలనుకున్నవి ఆన్ లైన్లో పంపొచ్చు. యిక ఆడా మగా తేడా ఈ రోజుల్లో ఎక్కడుందమ్మా"

రఘురామ్, భార్యవైపు చూసాడు. 'ఏ యుగం?' 'ఆలోచనా దృక్పథం'లాంటి మాటలు ఆ తల్లినా కూతురు ప్రశ్నించేది? అనుకుని మనసులోనే బాధపడ్డాడు. అయితే శారద, కూతురి మాటల్ని పట్టించుకోకుండా 'ఊ' అని నవ్వేసి-

"బాగుందమ్మా...యివన్నీ వినడానికి చాలా యీజీగా వున్నా ఆచరణలో చాలా కష్టం. యిక్కడే మా కళ్ళముందుండీ చదువుకోవచ్చుగా...?"

"అమ్మ చెప్పింది కరెక్ట్! నువ్వా ఆలోచనలు కట్టిపెట్టి బుద్ధిగా యిక్కడే నీకు నచ్చిన కాలేజీలో జాయిన్ అవు" అదే తన నిర్ణయం అన్నట్టు చెప్పాడు రఘురామ్.


"అదేంటి నాన్నా మీరు కూడా అలా మాట్లాడుతున్నారు. ఈ వార్తవింటే వేరే తల్లిదండ్రులెవరైనా అయితే ఎగిరి గంతేసి ఎంకరేజ్ చేస్తారు. మీరేంటి కనీసం కంగ్రాట్స్ అయినా చెప్పకుండా వద్దంటున్నారు. అసలేంటి మీ అభ్యంతరం? డబ్బా..లేక మీ కూతురి ఎదుగుదల యిష్టం లేదా?"

"ఏంటా మాటలు!" అని మందలించింది శారద.

"అక్కడి ఆచార వ్యవహారాలు మనవాటికి భిన్నం. అక్కడి తిండీ బట్టా మన వంటికి సరిపోవు. మీదిమిక్కిలి యిప్పుడు అమెరికాలో ఉగ్రవాదుల విజృంభణ. అది మరచిపోయావా. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలీదు. చూస్తూ చూస్తూ నిన్నెలా పంపేది?" తన అభిప్రాయాన్ని చెప్పాడు రఘురామ్.

"బాగుంది. మీ ఆలోచన చాలా బాగుంది. అందరూ అమెరికా అవకాశం అదృష్టంగా భావిస్తే మీరేమో యిలా ఆలోచిస్తున్నారు. ఎప్పుడో ఏదో జరిగిం

**ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది కథలపోటీలో ఎంపికైన రచన**



దని అదే పట్టుకుంటే ఎలా..అదే మీ భయమైతే, మనిం డియాలో బాంబులు పేలడం లేదా..అంతెందుకు మన హైదరాబాద్‌లో బాంబులు పేలడం లేదా"

"లేదమ్మా నువ్వెంత చెప్పినా నిన్ను అంత దూరం పంపడం నాకు సుతారం యిష్టంలేదు"

రేఖకి కోపం ముంచుకొచ్చింది. అలా యిలా కాదు.

"నాన్నా..అమెరికా పంపనని మొండిగా భీష్మిం చుకు కూర్చున్నారు. మీరు నిజంగా నా తండ్రేనా?"

రేఖ చెంప ఛెళ్ళు మనిపించింది శారద. రేఖ దుఃఖంతో తన గదిలోకి పరుగుతీసింది.

కూతురి మాటలకి రఘురామ్ మొహంలో రంగులు మారాయి. ఆ మాటలు అతడి గుండెల్ని పట్టి పిండేసినట్లైంది. బాధపడ్డారు. అలా యిలా కాదు. చాలా చాలా బాధపడ్డారు.

భర్త పరిస్థితి చూసి శారద చలించిపోయింది. ఆ మాటలు అతడ్నెంత బాధించాయన్నది చూస్తే యిట్టే అర్థమైంది. ఊహించని కూతురి ప్రవర్తనకి యిద్దరూ ఖిన్నులైయ్యారు.

ముందుగా తేరుకున్నది శారదే.

"ఏవండీ. అమ్మాయి మాటలు పట్టించుకో కండీ...తెలిసీ తెలిని వాగుడు దాంది"

"...."

భర్త మౌనాన్ని భరించలేకపోయింది శారద.

"మిమ్మల్నేనండీ! రేఖ మాటలు పట్టించుకోవద్దు. ముందు మీరు మామూలు మనిషికండీ"

"లేదు శారదా నీకు తెలుసు నా పరిస్థితిలో వున్న వాడె వ్వడూ ఆ మాటల్నంత తేలిగ్గా తీసుకో లేడు"

"మీరు నిజంగా నా తండ్రేనా?" అన్న కూతురి మాటలు చెవిలో పదే పదే ధ్వనిస్తుంటే తట్టుకోలేకపోయాడు. భార్య ఓదార్పు రఘురామ్ బాధని ఏమాత్రం తీర్చలేక పోయింది.

OOO

రఘురామ్ పాత జ్ఞాపకాలకి శారద అడ్డుక ట్టవేస్తూ-

"ఏమండీ! చాలా సేపై చూస్తున్నా..ఏం మాట్లాడ్డం లేదు. ఆనాటి రేఖ ప్రవర్తన గుర్తుకొచ్చిందా? మీరింకా ఆ మాటలు మరచిపోలేదా?"

"అది కాదు శారదా! నేనొక నిర్ణయానికి వచ్చాను" స్థిరంగా అన్నాడు రఘురామ్.

సడన్‌గా భర్తనోట విన్న ఈ మాటలకి ఆశ్చర్యపో యింది శారద.

"ఏంటండీ నిర్ణయం అంటున్నారు. ఏ విష యంలో?"

రఘురామ్ పూర్తిగా వివరించాడు.

భర్త నిర్ణయాన్ని విన్న శారద అడ్డుచెప్పలేదు. ఆమెకి తెలుసు తన భర్త తొందరపాటుతో ఏ నిర్ణయం తీసుకో దని. భర్త నిర్ణయం సరైనదేనని అనిపించింది.

OOO

రేఖ రావడంతో శారద ఆనందానికి అంతులేకపో యింది. రేఖకి యిష్టమైనవన్నీ చేసి కొసరి కొసరి తినిపిం చింది. భార్య చేస్తున్న హడావుడి చూసి రఘురామ్ మన సులో నవ్వుకున్నాడు. కూతురు చెప్తున్న అమెరికా సంగ తులు 'ఊ' 'ఆ' అంటూ వింటున్నాడు రఘురామ్. ఆ రోజు కులాసా కబుర్లతో యిట్టే గడిచిపోయింది.

ఆ రోజు రాత్రి భోజనాలు ముగిసాకా రేఖతో పాటూ తల్లిదండ్రులూ డాబా మీదకి చేరుకున్నారు.

రేఖకి ఆ వాతావరణం చాలా ఆహ్లాదకరంగా అని

## అమ్మగా స్నేహా!

***అమధ్య తమిళంలో యువహీరో శింబుకి తల్లిగా నటించమని ఓ నిర్మాత స్నేహని అడిగితే అతని మీద గయ్యిమందిట స్నేహ. నేనేంటి-అప్పుడే తల్లివేషా లేంటీ అని. అయితే తాజా వార్తల ప్రకారం స్నేహ కూడా తల్లి వేషం వేయబోతోందిట. అది కూడా శ్రియకి. ఎలాగంటారా? శరత్ కుమార్ హీరోగా అతని భార్య రాధిక నిర్మించబోయే చిత్రంలో స్నేహ-శరత్ భార్యగా నటించడానికి ఒప్పుకుందిట. కథాప రంగా స్నేహ- శ్రియకి తల్లి అవుతుందిట. ఏదైనా తన హీరోయిన్ ఇమేజ్‌కి భంగం కాదు అనుకున్నాకే స్నేహ ఈ పాత్రకి ఓకే అందిట. చూద్దాం!***

పించీ ఆనందం కలిగించింది.

"రేఖా! నీతో మాట్లాడాలమ్మా!" నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అన్నాడు రఘు రామ్.

ఆశ్చర్యంగా చూసింది తండ్రిని. బహుశా తన భవిష్యత్ ప్రణాళిక గురించి అయ్యుంటుందనుకుంది.

"ఏంటి నాన్నా?"

"అదీ..." అంటూ మొదలుపె ట్టాడు రఘురామ్.

ooo

"శారదా..బాగా ఆలోచించే నిర్ణయం తీసుకున్నావా?" అన్నాడు రఘురామ్.

"అవునండీ..ఒకటికి రెండు సార్లు ఆలోచించాను. నాది తొందరపాటు నిర్ణయం కాదని నాకు బాగా తెలుసు" అంది శారద.

"పోనీ..ఏ అనాథబిడ్డనో దత్తత తీసుకుంటే?"

"లేదండీ..మాతృత్వంలో వున్న ఆనందాన్ని అనుభవించాలన్నదే నా కోరిక. అందుకే యింత సాహసమైన నిర్ణయం తీసుకున్నాను"

"నువ్వనుకున్నంత సులువు కాదు శారదా..సామా జిక యిక్కట్లతోపాటూ యిటు బంధువర్గ సూటిపోటీ మాటల్ని ఎదుర్కొనేందుకు సిద్ధపడాలి. అందుకు నువ్వు సిద్ధమేనా?"

"ఊ..ఎన్ని అడ్డంకులెదురైనా నేతట్టుకుంటా నండీ....మాతృత్వకమ్మదనంలో అవన్నీ మరచిపోతా"

"సరే...రేపే డాక్టర్ని కలుద్దాం" అన్నాడు రఘు రామ్. ఇక భార్య నిర్ణయానికి తిరుగులేదని తెలుసు కుని.


మర్నాడు యిద్దరూ ఇన్‌ఫర్టిలిటీ సెంటర్‌కి వెళ్ళారు.

డాక్టర్ వారిద్దర్నీ ఉద్దేశించీ...

"ట్రీట్మెంట్‌కి ముందు మీకు ముందు కొంత సమాచారం అందించవలసిన బాధ్యత నాది. యిక్కడ సమస్యల్లా రఘురామ్ గారి వీర్యంలో పిండోత్పత్తికి అవసరమయ్యే కణాలలోపమే. అందుకే శారదగారి గర్భాశయంలోకి వేరే వ్యక్తి వీర్యక ణాలని పంపి తద్వారా ఫలదీకరణ జరిగేటట్టు చేసీ, ఆమె గర్భం దాల్చే అవకాశాన్ని కల్పిస్తాం. అయితే వీర్య కణాలు ఫలానా వ్యక్తివని చెప్పడానికి వీలు లేకుండా సెమన్ బ్యాంకులో అనేకమంది ఆరోగ్యవంతులైన దోనర్ల నుండి సేకరించిన వీర్యకణాలను పూల్ చేయడం ద్వారా అటు పేషంట్ కీ యిటు స్పెషలిస్టు కీ కూడా దోనర్ ఎవరో తెలిసే అవకాశం వుండదు. తద్వారా అనేక లీగల్, ఎథికల్ అంశాలని మనం అధిగ మించొచ్చు. భవిష్యత్తులో మీకు చట్టపరమైనా లేక వేరే యితర ప్రోబ్లమ్స్ ఏమీ రావు. ఎందుకంటే మన దేశంలో యిప్పుడిప్పుడే స్త్రీలు ఈ విధమైన కాన్పులకి మొగ్గుచూపుతున్నారు. మీరు తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా అభినందనీయం"

"థాంక్యూ డాక్టర్!" యిద్దరూ ఒకేసారి అన్నారు.

అన్నింటికీ యిద్దరూ ఒప్పుకునీ అవసరమైన చోట్ల సంతకాలు చేసీ తమ ఆమోదాన్ని రాతపూర్వకంగా తెలి పారు. ఆపై ట్రీట్మెంట్ మొదలుపెట్టారు డాక్టర్.



కొద్దిరోజుల్లో శారద గర్భం దాల్చి..రేఖకి జన్మనిచ్చింది. శారద ఏ విధంగా గర్భం దాల్చిందీ వీలైనంత గోప్యంగా వుంచబడింది.

ooo

"అదమ్మా...అసలు జరిగింది!" అన్నాడు రఘురామ్.

"యిన్నేళ్ళుగా ఈ రహస్యం నీనుంచీ దాచి వుంచాము. అసలే..తండ్రిని కాలేక పోయాననే బాధ నన్ను నిత్యం వేధి స్తుంటే..ఓ మగాడిగా నేనుభవించిన నరకం ఏం చెప్పను? పుండుమీద కారం చల్లినట్టు ఆ రోజు నీ చదువు విషయంలో నీవన్న మాటలు నా హృదయాన్నీ బద్దలు చేసాయి. అమెరికా ఛాన్స్ ఎక్కడ మిస్ అవుతుందోననే బాధతో నీకు తెలీకుం డానే నువ్వు నిజాన్నే ప్రశ్నించావు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ రిపీట్ అవ్వకుండా వుండాలనే ఈ నిజాన్ని నీకు చెప్పాను. అదీ కాకుండా ఈ నిజం నీకు చెప్పవలసిన సమయం వయసూ రెండూ వచ్చాయి. ఇప్పటికైనా నీకీ నిజం తెలీక పోతే నీకు ద్రోహం చేసినట్టవుతుందనే ఈ నిర్ణయం తీసుకున్నాను" గద్గద కంఠంతో అన్నాడు రఘురామ్.

స్థాణువై వింటూ వుండిపోయింది రేఖ. ఆమె మెదడు మొద్దుబారిపోయింది. ఏమిటి నేవింటున్నదీ. రఘురామ్ నా కన్న తండ్రి కాదా? నో...యిది నిజం కాదు..నాన్న ఆరోజు సంఘటన్ని మన

సులో పెట్టుకుని ఏదో అంటున్నారు. యిక ఊరుకోలేకా పెదవి విప్పింది.

"మీరు చెప్పిందంతా నిజంకాదని చెప్పండి నాన్నా...! నేవిన్నది ఓ కట్టుకథ.. కదా...నేను మీ బిడ్డని కాకపోవడం ఏంటి?" అతి కష్టంమీద గొంతు పెగల్చు కొని అంది రేఖ.

"నిజమమ్మా..నాన్న చెప్పింది నిజం!" ఒకే ఒక్క ముక్కలో భర్త చెప్పింది పచ్చి నిజమని శారద నిర్ధారిం చిసేంది. చాలాసేపు అక్కడ నిశ్శబ్దం ఆవరించింది. ముగ్గురూ ఆలోచనలోపడ్డారు.

ముందుగా తేరుకున్నది రేఖే.

"నాన్నా! సరే. నే మీ బిడ్డను కాదు. అయినా ఎందుకు చెప్పారీ నిజం? యిప్పుడీ నిజం నాకు తెలీక పోతే వచ్చిన నష్టం ఏంటంటా? ఆ రోజు నా ప్రవర్తనకి నేను అప్పుడే సిగ్గు పడ్డాను. ఈరోజుకీ ఆ విషయం గుర్తుకొచ్చినప్పుడల్లా నే బాధపడుతూనే వుంటాను. నాన్నా! ఆరోజు మిమ్మల్ని క్షమాపణ అడిగేందుకు నా అహమే అడ్డుపడింది కాబోలు. ఈరోజు నాకా సమస్య లేదు. నే మనస్ఫూర్తిగా మీకు క్షమాపణ చెబుతున్నా. అయినా మీరేందుకు ఏదో తప్పుచేసిన వాళ్ళలా అలా ఫీలవుతారు? అసలు ఎంతమందికుంది మీలాంటి బ్రాడ్‌మైండ్? లోపం తమలో వున్నా ఆడదానిదే తప్పంతా అని రాద్ధంతం చేసే ప్రబుద్ధులున్న ఈ లోకంలో మీరు అమ్మ కోరికని అర్థం చేసుకుని ఆమెకి మాతృత్వ భాగ్యం ప్రసాదించిన దేవుడు నాన్నా! అయినా మీరు నా తండ్రి కాదని ఎలా అంటారు? నా పదిహేనవ ఏట జరిగిన సంఘటన మీరు మరచిపోయారేమోగానీ నే మరవలేదు నాన్నా! ఆ రోజు నాకు ఏక్సిడెంటై నేను రక్తపుమడుగులో పడుంటే హుటాహుటీన హాస్పటల్కి తీసుకుని వెళ్ళి నన్ను జాయిన్ చేసారే..అప్పుడు ఎవరిరక్తం నాకు సూట్ కాలేదు. చివరికి అమ్మది కూడా. అప్పుడు నా ఒంట్లో ఎక్కించింది ఎవరి రక్తం నాన్నా? మీదే! మరచిపోయారా? అది యాదృచ్ఛికం కావొచ్చూ లేదా దైవేచ్ఛ కావొచ్చు. కానీ యిప్పుడు నా ఒంట్లో ప్రవహిస్తున్నది మీ రక్తమే కదా! అలాంటిది నేను మీ బిడ్డని కాకుండా ఎలా అవుతాను? ఆ దేవుడే ఆవిధంగా మనిద్దరికి రక్తసంబంధం ఏర్పరిచాకా..యిప్పుడు మీరు కాదన్న మాత్రానా కాకుండా పోతారా? అయినా దేశంలో ప్రతి తండ్రీ బిడ్డని కన్నంత మాత్రానా నిజమైన తండ్రి కాలేడు. పిల్లల్ని కని పట్టించుకోని వ్యసనలోలుళ్ళు నూటికి యాభై శాతం మన దేశంలో వున్నారు. వారంతా తండ్రులమని రొమ్ము విరుచుకొని తిరగంగా లేనిది మీకేం తక్కువ నాన్నా? నా దృష్టిలో తమ బిడ్డల మనోభావాల్ని అర్థం చేసుకుని వారిని సరైన మార్గంలో నడిపించి వారికి నచ్చిన మంచి భవిష్యత్తుని కల్పించే వాడే అసలైన తండ్రి. ఈ విషయంలో మీకు నూటికి నూరు మార్కులేయెచ్చు నాన్నా..తెలుసో తెలీకో నేను నోరుజారేనేమోగానీ మీరెన్నడూ నన్ను పల్లెత్తుమాటన లేదు. అహర్నిశలూ నా బాగోగులే ఆలోచించారు. చివరికి అమెరికా వెళ్తానంటే నా భద్రత గురించి ఆలోచించే వద్దన్నారు కానీ వేరే ఉద్దేశంతో కాదు. అటువంటి మీరు నా తండ్రి కాదనడం హాస్యాస్పదం. మీరే కాదు నాన్నా! ఈ లోకం మొత్తం కోడైకూసినా మీరే నా తండ్రి! యిది నా స్థిర అభిప్రాయం" ఎంతో లోతుగా ఆలోచించి అంది రేఖ.

రేఖ మాటలతో రఘురామ్ హృదయం తేలికపడింది. ఎన్నేళ్ళగానో అనుభవిస్తున్న మానసిక క్షోభ ఆ క్షణాన పటాపంచలైంది. కూతురు తననింత అర్థం చేసుకుంటుందని ఆమె హృదయంలో తనకంతటి ఉన్నత స్థానం వుందని అతడు ఊహించలేదు.

"అమ్మా! రేఖా! యిప్పుడీ నిజం నీకు చెప్పింది ఆరోజు నీ ప్రవర్తనని ఎత్తి చూపడానికి కాదమ్మా. ఒక వేళ రేపు వేరే ఎవరి ద్వారానైనా నీ పుట్టుక తెలిస్తే..ఈ నిజం ఎందుకు దాచావు నాన్నా? అని నన్ను ప్రశ్నించే అవకాశం యివ్వకూడదనే నేనీ నిర్ణయం తీసుకున్నాను"

శారద కంటివెంట కన్నీళ్ళు.

"అమ్మా ఎందుకు బాధపడుతున్నావు. నాన్నలాంటి భర్తని పొందడం నిజంగా నీ అదృష్టం. నేను రఘురామ్ కూతుర్నని గర్వంగా చెబుతున్నా"

"అది కాదమ్మా! మీ నాన్నపడ్డ బాధముందు నా బాధేమాత్రం. ఓ మగాడు తండ్రిగా నటిస్తూ జీవించడం ఎంత దుర్భరమో మీ నాన్నని చూస్తే తెలుస్తుంది. బయటికి ఎంతో నిబ్బరాన్ని ప్రదర్శించే మీ నాన్న, నిన్ను చూసే ప్రతిక్షణం ఏదో నూన్యతా భావంతో కుమిలిపోయేవారు. ఓ విధంగా నా మొండితనమే మీ నాన్నకా పరిస్థితి కల్పించింది. అదేనమ్మ నా బాధకి అసలు కారణం"

"లేదు శారదా! నీది మొండితనం కాదు తల్లితనం. నా కోసం ఆలోచిస్తూ రాత్రింబవళ్ళూ నువ్వుపడ్డ బాధ నాకు తెలీదనుకున్నావా? మనం తీసుకున్న నిర్ణయం మూలంగా మన బిడ్డకి యిబ్బంది కలగకూడదనే ఆవేదనతో ఈ నిజం చెప్పాను తప్ప మరో ఉద్దేశం కాదు" భార్యని ఓదారుస్తూ అన్నాడు రఘురామ్.

మనసు విప్పి మాట్లాడటంతో ఆ ముగ్గురి మనసులూ తేలికబడ్డాయి. ఆకాశంలో నక్షత్రాలకి రారాజులా వున్న చందమామ ఆ ముగ్గురి మధ్యా పెనవేసుకున్న మమతానుబంధాల మధురిమని కనులారా ఆస్వాదించింది.

○

## పూనమ్ చిలకపలుకులు

*గ్లామర్‌కి వల్గర్‌కి తేడా వుంది. నేను వల్గర్‌గా నటించను అంటోంది గ్లామరస్ తార పూనమ్ బజ్వా. 'నేను ఎక్స్‌పోజింగ్‌కి సిద్ధమే. అలాగని అసహ్యంగా శృతిమించేలా కనిపించే ఎక్స్‌పోజింగ్‌కి వ్యతిరేకిని. నాకు ఈ హద్దులు తెలుసు. హద్దులు దాటి ప్రవర్తించను' అని కూడా చెబుతోందీ భామ. ఇటీవల 'పరుగు' సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ మొదలెట్టిన పూనమ్ కెరీర్ కొత్త మలుపు తిరుగుతుందనే ఆశతో వుందిప్పుడు.*

